**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 06 జనవరి, 2025.

**విద్యుత్ ఛార్జీల పెంపుదల లేదంటూనే**
**ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వం, పంపిణీ సంస్థలు**
**విద్యుత్ నియంత్రణ మండలికి అభ్యంతరాలు తెలిపిన సిపిఐ(యం) ఆంధ్ర ప్రదేశ్ కమిటీ**

2025-26 సంవత్సరాలకు సంబంధించి ఎఆర్ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై పంపిణీ సంస్థలు విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా నోటిఫికేషన్లు విడుదల చేశారు. అభ్యంతరాలు తెలుపవలసిందిగా కోరారు. ఈ నెల 7,8,10 తేదీలలో బహిరంగ విచారణ జరుపుతున్నారు. బహిరంగ విచారణలో సిపిఐ(యం) ప్రతినిధులు విజయవాడ, కర్నూలులో పాల్గొని తమ అభ్యంతరాలను, అభిప్రాయాలను తెలుపనున్నారు. ఈ సందర్భంగా సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఈక్రింది అంశాలను రెగ్యులరేటరీ కమిషన్ దృష్టికి తీసుకువస్తున్నది.

= స్మార్ట్ మీటర్ల నిలిపివేయాలి, ఒప్పందాలను రద్దు చేయాలి.

= వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన నియంత్రణ మండలి ప్రభుత్వం, పంపిణీ సంస్థల ప్రతిపాదనలను గుడ్డిగా ఆమోదించడం, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోపోవటం బాధాకరం.

= ఇప్పటికైనా గతంలో వేసిన భారాలు రద్దు చేయాలని, కొత్త భారాలు వేయవద్దని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని, అదానీ సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతున్నాం.

= సంస్థల ప్రతిపాదనలపై సిపిఐ(యం) డిసెంబర్ 21,27,28 తేదీల్లో 33 పేజీలతో కూడిన పత్రాలను వ్రాతపూర్వకంగా మండలకి తమ అభిప్రాయాలను తెలిపింది.

= విద్యుత్ నియంత్రణ మండలికి సిపిఐ(యం) తెలిపిన అభ్యంతరాలు అభిప్రాయాలు ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

= 2025-26 సంవత్సరంలో భారాలు లేవంటూనే సర్దుబాటు చార్జీల ద్వారా వేలాది కోట్ల రూపాయల భారం ముందుగానే మోపారు. భవిష్యత్తులో కూడా మరింతగా మోపటానికి సిద్ధమవుతున్నారు.

= పంపిణీ సంస్థలు విద్యుత్ మిగులు, భవిష్యత్తు అవసరాలపై తప్పులు తడకలతో అంచనాలు రూపొందిస్తున్నారు.

= 2024 -25 సంవత్సరంలో సంస్థల ప్రతిపాదనలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని అనుభవం తెలుపుతున్నది.

= బడా కంపెనీలకు మేలు చేసే విధంగా ప్రైవేట్ సంస్థల నుండి విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు అంచనాలు రూపొందిస్తున్నారు.

= ప్రభుత్వం చెల్లించవలసిన సబ్సిడీలను కుదించి చూపి భవిష్యత్తులో సర్దుబాటు చార్జీలపై భారం మోపటానికి వాస్తవ విరుద్ధ ప్రతిపాదనలు ప్రజల ముందు ఉంచుతున్నారు.

= కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కార్పొరేట్లకు మేలు చేసే చర్యల వలన ప్రజలపై విద్యుత్ భారాలు పడుతున్నాయి.

= రెన్యువబుల్ ఎనర్జీ పేరుతో అధిక రేట్లతో అవసరానికి మించి విద్యుత్ కొనుగోలు చేయటం వల్ల వేలాది కోట్ల రూపాయల భారం పడుతున్నది,

= ఈ పేరుతో ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో విద్యుత్ ఉత్పాదనలో కోత పెట్టి వాటిని దెబ్బతీస్తున్నారు.

= మరోవైపు స్వల్పకాలిక కొనుగోళ్ల పేరుతో వేలాది కోట్ల రూపాయలు బడా కంపెనీలకు కట్టబెడుతూ ప్రజలపై దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు పెంచుతున్నారు.

= అధిక రేట్లకు ప్రైవేటు విద్యుత్ సంస్థలతో చేసుకున్న దీర్ఘకాలిక పీపీఏలు తీవ్ర హాని చేస్తున్నాయి.

= కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి గతంలోని రాష్ట్ర ప్రభుత్వం సెకి ద్వారా అదాని సంస్థల నుండి సోలార్ విద్యుత్ కొనుగోలు చేసే దీర్ఘకాలిక ఒప్పందం చేసుకోవడం ప్రమాదకరం.

= గత ప్రభుత్వంలోని పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చి, అధిక రేట్లకు 25 సంవత్సరాలు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాలు అక్రమమని, అవినీతిమయమని అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో కేసులు నమోదయ్యాయి.

= అయినా కూటమి ప్రభుత్వం ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా కొనసాగించడం శోచనీయం ఏవిద్యుత్ నియంత్రణ మండలి సెకి ద్వారా చేసుకున్న అదానీ సంస్థల సోలార్ ఒప్పందాలను రద్దు చేయాలి. బహిరంగ విచారణ జరపాలి. తాజాగా టెండర్లు తెలవాలి.

= అదానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు, చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలకు, వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి పూనుకోవడం ప్రజా వ్యతిరేకం.

= పారదర్శకత లేకుండా, గోప్యంగా, బహిరంగ విచారణ కూడా జరపకుండా స్మార్ట్ మీటర్లకు అనుమతి ఇవ్వటం తీవ్ర అభ్యంతరకరం.

= వినియోగదారుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా మీటర్లు బిగించడం చట్ట విరుద్ధం.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి